మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పోలీసు కమిషనరేట్‌లో సిటీ పోలీసు యాక్టు అమలు
### -సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 17 నుంచి జూలై 2 వరకు సిటీ పోలీసు యాక్టు అమల్లో ఉంటుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ర్యాలీలు, ధర్నాలు, సమావేశాలు, సభలు నిర్వహించలంటే ముందస్తుగా సంబంధిత పోలీసు స్టేషన్‌లో పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురి చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డిజెను వినియోగిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ములుగు, జూన్ 15 (ప్రభాతవార్త):**
ములుగు మండలంలోని కొండపోచమ్మ సాగర్‌ను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ సాగర్ ఎస్ఈ వేణు కొండపోచమ్మ సాగర్ నిర్మాణ విశేషాలు, ప్రాజెక్టు కెపాసిటీ, భూసేకరణ, కాల్వల నిర్మాణ వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కొండపోచమ్మ సాగర్ నిర్వాసిత మామిడ్యాల పునరావాస కాలనీని సందర్శించి తాత్కాలికంగా నిర్మించిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమకు ఇంకా ప్లాట్లు కేటాయించకపోవడంతో ప్రస్తుతం నివసిస్తున్న తాత్కాలిక ఇండ్లు నివాసానికి అనుకూలంగా లేవని, వర్షం పడితే ఇండ్లు కురుస్తాయని, గాలికి పైకప్పులు ఎగిరిపోతున్నాయని, విద్యుత్ సరఫరా కూడా సరిగా లేదని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పునరావాస కేంద్రం వద్ద ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలంలో లే అవుట్ చేసి మామిడ్యాల గ్రామానికి చెందిన 37 కుటుంబాలతో పాటు ఇతర గ్రామాలకు చెందిన నిర్వాసితులకు ఉపయోగపడేలా వంద ప్లాట్లను సిద్ధం చేయాలని గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్, ములుగు తహసీల్దార్ ప్రవీణ్‌లను ఆదేశించారు.ఎ

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే బడిబాట

**-మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులు వేగవంతం చేయాలి**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్15 ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ అన్నారు. శనివారం మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో బడిబాట, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్య ఒక సామాజిక అవసరం అని, అత్యంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి నాగరికత పోటీ ప్రపంచంలో మనుగడ సాధించడానికి విద్య యొక్క ప్రాముఖ్య చాలా అవసరమని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తభూపతిపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పనులను కలెక్టరన పర్యవేక్షించారు. సర్వేకు సంబంధించిన సమగ్ర వివరాలను లబ్ధిదారుల నుండి సేకరించాలని సర్వే టీంలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీన ప్రాంతంలో 1,60,918 ఇండ్లకు గాను 99,206 ఇండ్లలో ఇప్పటికే 61.68 శాతం సర్వే పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు : సిపి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎవరూ కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకొని బలవంతంగా స్కూల్స్ బంద్ చేయించడం స్కూల్ వద్దకు వెళ్లి పిల్లలకు ఇబ్బంది కలిగించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని సీపీ డా॥అనురాధ సూచించారు. స్కూల్ పిల్లల తరపున ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థి సంఘాల నాయకులు డిఈవో లేదా సంబంధిత శాఖకు చెందిన అధికారులకు లేదా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్కూల్ సమస్యలపై యాజమాన్యాలతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు చట్టాన్ని చేతిలోకి తీసుకొని స్కూల్ల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు చేసి స్కూల్ పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.

## చిన్న చిన్న అస్తి తగాదాలతో ప్రాణాలు పోగొట్టుకోవద్దు

**-క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకొవద్దు**
**-హుస్నాబాద్ ఎసిపి సతీష్**



రసులాబాద్ ప్రజలతో మాట్లాడుతున్న హుస్నాబాద్ ఏసీపీ సతీష్

**కొమురవెల్లి, జూన్ 15, ప్రభాతవార్త :**
చిన్న చిన్న అస్తి తగాదాలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దని..క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకొవద్దని హుస్నాబాద్ ఏసీపీ సతీష్ సూచించారు. శనివారం మండల పరిధిలోని రసులాబాద్‌లో ప్రజలతో మమైకమై నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. అస్తి, డబ్బుల, కుటుంబ, భూమి తగాదాలు, పాత కక్షలు, ఉంటే నలుగురు పెద్దల సమక్షంలో కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలన్నారు. లేదా పోలీసు స్టేషన్‌కు వస్తే ఇరు వర్గాలను పిలిపించి పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించే విధంగా దారి చూపుతామని తెలిపారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని ప్రాణం విలువ తెలసి కలిసిమెలిసి ఉండాలన్నారు. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయాలు చాలా ప్రమాదకరమన్నారు. ఎంత పెద్ద సమస్య అయినా తప్పకుండా పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో చేర్యాల సీఐ శ్రీను, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కనబడుటలేదు

**-గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నేతల ఫిర్యాదు**
**-గోడలకు పోస్టర్లను అతికించిన నాయకులు**

**గజ్వేల్, జూన్ 15 (ప్రభాతవార్త):**
గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కనబడుటలేదని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గ నేతలు శనివారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కెసిఆర్ కనబడుటలేదని ముద్రించిన ఫ్లెక్సీలను, పోస్టర్లను గోడలకు అతికించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు బండారు మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మూడుసార్లు గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండుసార్లు ముఖ్యమంత్రి పదవి అనుభవించడం జరిగిందన్నారు. మూడవసారి తన అహంకారమే తనను అంతం చేసిందని, ముఖ్యమంత్రి పదవి పోయినప్పటి నుండి గజ్వేల్ ప్రజలకు కనబడటంలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఒక్కసారైనా నియోజకవర్గంలో పర్యటించలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ గురించి గొప్ప గొప్ప ప్రలోభాలు పలుకుతున్నారని అన్నారు. గజ్వేల్‌లో భవనాలు నిర్మించినంత మాత్రాన గజ్వేల్‌ను పూర్తిగా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గజ్వేల్‌లో ఉన్న వంద పడకల ఆసుపత్రి మాత్రమే కనిపిస్తుందని, అందులో డాక్టర్లు ఉండరు, సూది, గోలీలకు, స్కానింగ్‌కు బయటకు వెళ్ళే పరిస్థితి ఉందన్నారు. బస్టాండ్‌ను గజ్వేల్ శివారులో నిర్మిస్తే అది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో మందుబాబులకు, పేకాటరాయుళ్లకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. మహతి ఆడిటోరియం అధికార పార్టీ నాయకుల జేబులు నింపడం కోసం మాత్రమే నిర్మించారన్నారు. విద్యార్థుల కోసం నిర్మించిన ఎడ్యుకేషన్ హబ్‌లో తాగడానికి మంచినీరు లేదని, విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు గజ్వేల్ పట్టణ కేంద్రంలో 5వేల మంది దరఖాస్తు పెట్టుకుంటే కట్టించిన ఇండ్లు 1100 కాగా 1100 మందికి టోకెన్లు ఇచ్చి 2 సంవత్సరాలు కావస్తున్నా లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. అలాగే మల్లన్నసాగర్‌లో భూములు కోల్పోయిన రైతులు ఎవరైతే ఉన్నారో వారికి రావాల్సిన పూర్తి నష్టపరిహారం అందించాలన్నారు. అలా అయితే తప్ప వారు ఇండ్లు ఖాళీ చేసే పరిస్థితి లేదని, వారికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ జరగకపోవడంతో లక్కీడ్రాలో ఎంపికైన లబ్ధిదారులు కిరాయి కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలు అందించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగు ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, మేక ఉమ, వంజరి రాజు, పంజాల వెంకటేష్‌గౌడ్, రామగిరి నవీన్‌కుమార్, ఐల మహేందర్, ఆనంద సాయిగౌడ్, భాస్కర్‌రెడ్డి, అరవింద్, కుమార్‌గౌడ్, లింగం, భీమ్‌కుమార్, అశోక్, షన్ముఖ్, మెతుకు కరుణాకర్, సాయికిరణ్, పంజ బాలయ్య, మనెమ్మ, మమత, సరిత, విజయ, రెక్సీగౌడ్, సంతోష్, సందీప్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కెసిఆర్ కనబడుటలేదు అని ముద్రించిన ఫ్లెక్సీని చూపుతున్న బిజెపి నేతలు



గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేత




మంత్రి,సెక్రెటరిల చేతుల మీదుగా ఆవార్డు అందుకుంటున్న సిబ్బంది

**హత్నూర జూన్ 15.ప్రభాతవార్త:**
స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజికి (సెర్ప్) సంబందించి 20023=24 ఆర్థిక సంవత్సరానికి నిర్దిష్ట లక్ష్యం సాధించి, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, హత్నూరగ్రామ స్వయం సహాయక సంఘం మరియు సిసి మహేష్,విఓఏ జి.లక్ష్మయ్యలు రాష్ట్రస్థాయి (స్టేట్ బెస్ట్ ఫార్పమెన్స్)అవార్డుకు ఎంపికయ్యారు.శనివారం హైదారాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అబివృద్ధి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ సెక్రెటరి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సిఇఓ అనితారామచంద్రన్‌ల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో అవార్డు రావడంపట్ల హత్నూరలోని మండల కార్యాలయం సిబ్బంది,అధికారులు,వివిద గ్రామాలలోని మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు.

## రుద్రేశ్వరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపిపి అనసూయ కనకరాములు

**కొండపాక, జూన్ 15, ప్రభాతవార్త**
కొండపాకలోని రుద్రేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి. ఈ సందర్భంగా అలయ పూజరులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అలయ విశిష్టతను చరిత్రను వివరించారు. అనంతరం గ్రామంలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అలయ అభివృద్ధికి, నిలిచిపోయిన రోడ్డు పనుల నిర్మాణం త్వరగా పూర్తయ్యేందుకు తన వంతుగా సహకరం అందిస్తానని తెలిపారు. అయన వెంట ఎంపిపి అనసూయ కనకరాములు, తాజా మాజీ సర్పంచ్ చిట్టి మాధురి, జాగృతి రాష్ట్ర మాజీ కార్యదర్శి అనంతుల ప్రశాంత్, అనంతుల శ్యాంమోహన్, బాలయ్య, మాజీ ఎంపిపి బోద్దుల కనకయ్య, అరె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య కార్యాలయంలో సమీక్షా సమావేశం

**నర్సాపూర్ జూన్ 15. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం సిసీలు, ఏపిఎం లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యంగా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, సంస్థాగత నిర్మాణం ఎంటర్ ప్రైజెస్, ఫామ్‌తో పాటు ఇతర సెర్ప్ కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు ఏపిఎం మార్టం గౌరిశంకర్, సిసీలు దేవిసింగ్, ఆంజనేయులు, రవీందర్, భాగ్య, ప్రవీణ, అకౌంటెంట్ మల్లేషం, ఆపరేటర్ సురేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్,జూన్15,ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.శనివారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వారి తల్లితండ్రులతో కలసి అక్షరాభ్యాసం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి విద్యతో పాటు మధ్యాహ్నం భోజనం,ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు కూడా ప్రభుత్వమే అందిస్తుందన్నారు.తల్లితండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ స్కూల్లకు పంపిస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని వివరించారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాంలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లావుడ్య లింగ్యానాయక్,మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సంధ్యతో పాటు పాఠశాల అధ్యాపక బృధం పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితురాలి అరెస్టు

**సిద్దిపేట రూరల్, జూన్ 15, ప్రభాతవార్త:**
ఫోక్సో కేసులో నిందితురాలిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట టూ టౌన్ సీఐ బి.ఉపేందర్ తెలిపారు. అయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలోని హనుమాన్ నగర్‌లో గత మూడు యేండ్ల నుంచి సోలంకి అలియాస్ గైక్వాడ్ రాధ భర్త, పిల్లలతో కలిసి ఓ ఇంట్లో అద్దెకు నివాసముంటున్నట్లు తెలిపారు. ఇంట్లో అద్దెకు ఉంటూ అ ఇంటి యజమాని కుమారుడు(16) మైనర్ బాలుని తన మాయ మాటలతో లోబరుచుకొని అ బాలునితో బలవంతంగా శారీకరకంగా కలిసేదని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత అ బాలునితో ఎక్కడికైనా వెళ్లిపోవాలని నిర్ణయించుకొని బాలున్ని బలవంతంగా ఒప్పించి నిందితురాలు బాలుని ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారం తెప్పించుకొని భర్త, పిల్లలను వదిలేసి బాలునితో చెన్నైకి వెళ్లినట్లు వివరించారు. బాలుని తల్లి తన కుమారుడు కనిపించడం లేదని రాధపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు తెలిపారు. పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ద్వారా సదరు మహిళ నిందితురాలు చెన్నైలో ఉన్నట్లు తెలవడంతో ఎలాగైనా పోలీసులు పట్టుకుంటారని ఈనెల 11న బాలున్ని సిద్దిపేటలో వదిలి వేయడంతో ఇంటికి చేరుకున్నట్లు తెలిపారు. తల్లి బాలున్ని పోలీసు స్టేషన్‌కు తీసుకరాగా ఏమి జరిగిందని విచారించగా మహిళా బలవంతంగా శారీకరంగా కలవమని ఇబ్బంది పెట్టగా కలుసేవారని తెలిపినట్లు తెలిపారు. బాలుని వెంట తీసుకెళ్లిన డబ్బులు, బంగారం వస్తువులు అమ్మి జల్సాలు చేసినట్లు తెలిపారు. నిందితురాలిని పట్టుకొని ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## సంతలో సడేమియాల జోరు...!?

**-శుక్రవారం అంగట్లో సెల్‌ఫోన్ దొంగలు**
**-ప్రతి వారం మిస్సవుతున్న సెల్‌ఫోన్‌లు..చోద్యం చూస్తున్న అధికారులు**

**హుస్నాబాద్,జూన్ 15,ప్రభాతవార్త**
హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ప్రతీ వారం జరిగే వార సంతలో దాదాపు సంవత్సర కాలం నుండి సంతకు వచ్చే వారిలో దాదాపు 5నుండి 10 మంది వరకు సెల్‌ఫోన్‌లు మిస్సవుతున్నాయి.ఓవైపు సంత కాంట్రాక్టర్ సంతకు వచ్చిన రైతులు,వ్యాపారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపనలు కూడా తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇది పక్కన పెడితే హుస్నాబాద్ కేంద్రంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజల అవసరాల రిత్య ప్రతీ శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో స్టేషన్ ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న ఒక సందిలో ఎన్నో ఏండ్లుగా సంత సాగుతోంది.ఈ సంతకు వచ్చే వారు బయట కొనుగోలు చేసే వస్తూలకు భయటి కంటే ఎంతో కొంత తక్కువ ధరలకు అందుతా యనే ఆశతో వస్తుంటారు.ఆశ పడ్డవారి నోట్లో ఆదోది పడింది అనే పాత సామెతలా ఉంది ఈ హుస్నాబాద్ వార సంత పరిస్థితి.పది రూపాయలు తక్కువ ధరకలకు ఆశపడి వచ్చే వినియోగదారులకు సంబందించిన వేలకు వేలు పెట్టి కొనుగోలు చేసిన సెల్‌ఫోన్లు మిస్సవుతున్నాయని బాదితులు తమ ఆవేదనను వెల్లబోసుకుంటున్నారు.గత సంవత్సర కాలం నుండి ప్రతీ నెలలో కనీసం 10 నుండి ఇరవై సెల్‌ఫోన్లు మిస్‌అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఈ విషయంపై సంబందిత అధికారులు చోద్యం చూస్తున్నారని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణానికి చెందిన బార్‌దాన్ శ్రీనివాస్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ సెల్‌ఫోన్ దొంగల బెడద నుండి వినియోగదారులను కాపాడాలని సంతలో మున్సిపల్ లేదా పోలీస్ శాఖ, కాంట్రాక్టర్‌లు చొరవ తీసుకుని సిసి కెమోరాలు ఏర్పాటు చేయ దంతో పాటు పటిష్ట బందోబంస్తు ఏర్పాటు చేస్తే ఈ దొంగతనాలు ఆగే అవకాశం ఉందన్నారు. అధికారులు ఈ దిశగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్యాంక్ రుణాల వసూలు కోసం రైతులను వేదిస్తున్న ప్రభుత్వం

**-ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే సునీతారెడ్డి**



నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్ జూన్ 15. ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు బ్యాంక్ రుణాలు మాఫీ చేస్తామంటూనే మరో వైపు ప్రభుత్వం బ్యాంక్ రుణాల వసూలు కోసం రైతులను వేదిస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. శనివారం నర్సాపూర్‌లో ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తు రైతులను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. ఖరీఫ్ పంటల సమయం అయినా ఇప్పటి వరకురైతు భరోసా ఒక ఎకరాకు 15 వేలు కాగా ఖరీఫ్‌లో ఎకరాకు 7 వేల 500 ఇవ్వడం లేదన్నారు. అంతేగాక ఫించన్‌లు 4 వేలు ఇస్వామని ఇవ్వడం లేదన్నారు. అధికారం చేపట్టిన 100 రోజులకే ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని ప్రకటనలు గుప్పించిన ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.దీంతో రైతులు పంటల పెట్టుబడులకు ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. అంతేగాక ఒక వైపు బ్యాంక్ ల్లో రుణాలు మాఫీ చేస్తామని చెబుతున్నా ప్రభుత్వం మరోవైపు బ్యాంక్ రుణాల వసూలు కోసం రైతులను వేదిస్తున్నారని తెలిపారు. ఈమేరకు కామారెడ్డి జిల్లా లింగంపేట కో ఆపరేటీవన సొసైటీ బ్యాంక్ అధికారులు రుణాల వసూలు కోసం ఏకంగా రైతుల పంటభూముల కబ్జాచేయడానికి పూనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఈవిదంగా రైతులను వేదిస్తున్న ప్రభుత్వం పై రైతులు తిరగబడె రోజు వస్తుందన్నారు.కాగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్నవాటిని తిరిగి తెప్పించుకొని వాటి పై మాజీ సిఎం కెసిఆర్ పేరును తొలిగించి వేరే పేపర్‌ను అతికించడం సరికాదన్నారు. ఆంద్రలో పాతపాఠ్యపుస్తకాలనే పంపిణీ చేస్తున్నారన్నారు.ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం వెంటనే రైతుభరోసా డబ్బులు అందజేయాలని ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని పేర్కొంటు లేని యెడల రైతుల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, కిషోర్‌గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నతల్లే చంపింది

**-బాలుడి అనుమానాస్పద మృతి హత్య కేసుగా నిర్ధారణ**
**-ప్రియుడి మోజులో పడి సొంత బిడ్డను చంపిన తల్లి**
**-నిందితుల అరెస్టు,రిమాండ్**

**పటాన్‌చెరు,జూన్ 15,ప్రభాతవార్త:**
అనుమానస్పద స్థితిలో మృతి చెందిన గుర్తు తెలియని బాలుడి హత్యకేసులో కన్నతల్లే హంతకురాలని పోలీసులు నిర్ధారించారు. పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పాత రామచంద్రాపురంకు చెందిన కుమార్(8) తండ్రి లేకపోవడంతో తల్లి వద్దనే జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తల్లి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కన్న కొడుకు ఎలాగైనా అడ్డు తోలగించుకోవాలని పథకం వేసింది. ఈ నెల 10వ తేదిన సాయంత్రం 5:30 నిమిషాలకు బాలుడి గొంతు నులిమి తల్లి హత్య చేసింది. తనను రెండో పెళ్లి చేసుకున్న అనిల్ అనే వ్యక్తిని నమ్మించడానికి కొడుకు ఉరి వేసుకొని చనిపోయాడని కథనం అల్లి నమ్మబలికింది. దీంతో ఇద్దరు కలిసి బాలుడి మృతదేహాన్ని స్కూటీపై తిసుకొచ్చి ముత్తంగి ఔటర్ సర్వీస్ రొడ్డు పక్కన చెట్ల పొదల్లో ఈ నెల 10వ తేది రాత్రి 11:30 సమయంలో పడేసి వెళ్లినట్లు విచారణలో పోలీసులు నిర్ధారించారు. కన్న కొడుకుని హత్య చేసిన స్వాతి, రెండో భర్త రాజులను అదుపులోకి తిసుకొని రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగ బృందాలను ఏర్పాటు చేసి కేసును చేదించారు. కేసును త్వరితగతిన చేదించిన సీఐ ప్రవీణ్ రెడ్డి, క్రైమ్ సీఐ రాజు, సిబ్బందిని డీఎస్పీ రవిందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన పైప్‌లైన్‌లు

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ

**ముషీరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:**
ముషీరాబాద్ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీరు, డ్రైనేజి పైప్‌లైన్‌లు ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూడ ఫూల్‌బాగ్‌లో 17లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన డ్రైనేజి పైప్‌లైన్ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఉన్న పురాతన పైప్‌లైన్‌ల వల్ల తరచుగా డ్రైనేజి పొంగి పొర్లుతూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పైప్‌లైన్‌లు వేయటం జరుగుతోందని తెలిపారు. నూతన డ్రైనేజి పైప్‌లైన్‌లతో కలుషిత మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్య తీరుతుందని, అదే విధంగా బస్తీలలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళకుమార్, రాజాగౌడ్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాసయాదవ్, బీఆర్ఎస్ నాయకులు కల్యగోపి, రమేష్, బీజేపీ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌బాబు, ఏ.ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యాం యాదవ్, ఎన్.డి.సాయికృష్ణ, నాయకులు సురేష్ ముదిరాజ్, రాజశేఖర్‌గౌడ్, ముచ్చకుర్తి ప్రభాకర్, నాగరాజు, ఆర్.రాంచర్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో "ప్రజాపాలన సేవా కేంద్రం" ప్రారంభం

### - అర్హులంతా ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నార్సింగి, జూన్ 15 ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద "ప్రజాపాలన సేవా కేంద్రం"ను ప్రారంభించామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వైస్ ఛైర్మన్ గోపాల విజయ్‌బాబు, కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ గంగిడి శివారెడ్డిలతో కలిసి నాగపూర్ణ ఈ కేంద్రంను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీలను ప్రకటించిందని, దానికి మద్దతుగా రాష్ట్ర ప్రజలు నిలబడి అధికారంను అప్పగించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసినందున సీఎం పూర్తి స్థాయిలో సంక్షేమాభివృద్ధి పాలనపై దృష్టి సారించారని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, గతంలో ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత వంటి పతకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఈ కేంద్రాల వద్దకు వచ్చి పరీక్షించుకోవాలన్నారు. ఏ పతకం కింద దరఖాస్తు చేసుకున్నారు? ఎంత వరకు వచ్చింది? ఏమైన పత్రాలు సమర్పించాలా? వంటి పూర్తి వివరాలు ఈ ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవచ్చున్నారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కేంద్రం తెరిచే ఉంటుందని, ఈ అకవాశంను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

### బాలలంతా బడులకు వెళ్లండి..బతుకులు మార్చుకోండి : రాజేందర్‌రెడ్డి

**నార్సింగి, జూన్ 15 ప్రభాతవార్త :** బాలలంతా బడులకు వెళ్లండి... బతుకులు మార్చుకోండని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలో జరిగిన బడిబాట కార్యక్రమంలో మేయర్ మద్దెల లత ప్రేమ్‌గౌడ్‌తో కలిసి విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ బడులకు భారీ బడ్జెట్‌ను విడుదల చేస్తున్నారన్నారు. అన్ని బడుల్లో మౌళిక వసతులు, తరగతి గదులు, ఆధునిక డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. చదువు ఒక్కటే మనలను ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, ప్రతీ ఒక్కరూ శ్రద్ధతో, ఇష్టంగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బాలలను ఆశీర్వదించారు. నేటి సమాజంలో చదువులేని వారు కళ్లున్న అంధులతో సమానమని, చదువుకుంటేనే భవిష్యత్తులో జీవించడం సులభమవుతుందని లేదంటే అనుదినం కష్టతరమవుతుందన్నారు. పెద్దలు తమ బిడ్డలను విధిగా బడులకు పంపించి చదివించాలని, ఆర్థిక భారం ఉందని, చదువులు మాన్పించి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. నేటి సర్కారు బడుల్లో ఇంగ్లీషు మీడియం కూడా ఉందని, నిష్ణాతులైన అధ్యాపకులతో కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతుందని వివరించారు. అనంతరం జరిగిన సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులను ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాత నేరస్తుడిని అరెస్టు చేసిన ఓ.యూ పోలీసులు



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఇన్స్‌పెక్టర్ రాజేందర్ చిత్రంలో ఎస్సై రవి,ఏఎస్ఐ ఈశ్వర్ తధితరులు

**తార్నాక, జూన్ 15 ప్రభాతవార్త :**
పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోసుకొని పారిపోయిన ఓ పాత నేరస్తుడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు తొమ్మిది పోలీస్‌స్టేషన్లలో పాత నేరస్తుడిగా ఉండి తప్పించుకొని తిరుగుతున్నాడు. నిందితుడికి సంభందించిన వివరాలను ఓ.యూ ఇన్స్‌పెక్టర్ ఎన్.రాజేందర్ శనివారం వెల్లడించారు.తార్నాక చౌరస్తాలో ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంక్‌కు ఈ నెల 8న ఇద్దరు దుండగులు నెంబర్‌ప్లేట్ లేని యాక్టివాపై వచ్చారు. రూ.100 పెట్రోల్ పోసుకొని డబ్బులు ఇవ్వకుండా వెళ్లుతున్నారు. అదిగమనించిన పెట్రోల్‌పోసిన ఉద్యోగి వెంటనే వారి ఆక్టివాను వెనుకనుంచి గట్టిగా పట్టుకున్నాడు.దీంతో వెంటనే యాక్టివాపై నుంచి దిగిన దొంగ అతని వెంటతెచ్చుకున్న బీరు సీసాతో ఉద్యోగిపై గాయం చేసి పారిపోయాడు. దీంతో బాదిత ఉద్యోగి ఓ.మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్యాప్తు చేపట్టిన ఓ.యూ క్రైం టీం దాడికి పాల్పడిన పాకాల లోకేష్(22)ను తార్నాకలో అదుపులోకి తీసుకున్నారు. అతను చోరి సేసి తిరుగుతున్న యాక్టివాను, సెల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఆంజనేయులు పరారీలో ఉన్నాడు. కాగా ధాడికి పాల్పడిన పాకాల లోకేష్ బేగంపేట్, మేడిపల్లి, జనగాం, బచ్చన్నపేట, ఉప్పల్, చిలుకలగూడ, ఓ.యూ పిఎస్ పరిధిలల్లో పాత కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. విలేకరుల సమావేశంలో ఎస్సై రవి,ఏఎస్ఐ ఈశ్వర్‌తో పాటు క్రైం సిబ్బంది ఉన్నారు.

### మెమోరీస్ ఆఫ్ అన్ అన్‌సంగ్ వారియర్ పుస్తకావిష్కరణ

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం పూర్వ అధ్యక్షుడు డిపి.రెడ్డి రచించిన మెమోరీస్ ఆఫ్ అన్ అన్‌సంగ్ వారియర్ పుస్తకావిష్కరణ సభ శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించిప్రసంగించారు. ఈ పుస్తకంలో తన బాల్యం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన తీరును పొందుపరచడం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రమామేల్కోటే, పిడిఎఫ్ కెనడా ఛైర్మన్ పెద్ది సురేందర్, ఇండియా అధ్యక్షుడడు మట్టా రాజేశ్వర్‌రెడ్డి, పాండురంగారావు, రణధీర్ పాల్గొన్నారు.

## ఆధునిక విప్లవ సాహిత్య రూపశిల్పి శ్రీశ్రీ

### -భూగర్భ గనుల శాఖ పూర్వ డైరెక్టర్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ.రాజాగోపాల్

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో వెలుగు కిరణంలా ప్రవేశించి, తెలుగు వారి నరాల్లో ప్రవహించిన మహాకవి శ్రీశ్రీ అని భూగర్భ గనుల శాఖ పూర్వ డైరెక్టర్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ.రాజాగోపాల్ అన్నారు. రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులచే 'నేను సైతం' పేరుతో శ్రీశ్రీ సినీ గీత విభావరి కార్యక్రమం శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వీడీ.రాజాగోపాల్ హాజరవగా ఆత్మీయ అతిథిగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ ఎం.వి.రమణకుమారి స్వరసారధ్యంలో జరిగే సినీ గీత విభావరిలో గాయనీ గాయకులు మంగళంపల్లి స్వర్ణ, పి.విజయకుమార్, ఖాసీమ్, ఐ.ప్రభాకరరావు, అంబాదాస్ తదితరులు అద్భుతంగా గానం చేశారు. వీడీ.రాజాగోపాల్ మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వం ఒక అగ్నిధార, అది అజ్ఞానమనే అడవులను దహించి వేస్తుందని, చీకటి దుప్పట్లు కప్పుకుని ముసుగు తన్నినవారిని, ఛళ్ళున చరిచి చైతన్యమార్గానికి మళ్లిస్తుందన్నారు. ఆయన కలం నుంచి అక్షర నక్షత్రాలు దూసుకొస్తాయని, అవి సమసమాజ స్థాపన కోసం ఆరాటపడుతున్నవారి చేతిలోని కాగడాలై కాంతి మార్గాన్ని చూపిస్తాయన్నారు. అలా తన కలాన్ని కాగడా చేసి మరో ప్రపంచానికి దారి చూపిస్తానంటూ ముందుకు నడిచిన గొప్ప వ్యక్తి శ్రీశ్రీ అని అన్నారు. శ్రీశ్రీ తన 18వ యేటనే 'ప్రభవ' అనే కావ్య సంపుటిని రచించారని, ఆ తర్వాత ఆయన రచించిన 'మహాప్రస్థానం' ఆధునిక కవిత్వానికి ఆశ్రయం కల్పించిన మహా సంస్థానమై చరిత్ర సృష్టించిందన్నారు. కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఒకవైపున సాహిత్యపరమైన ప్రయోగాలు చేస్తూనే, మరోవైపు సినిమాలకు మాటలు, పాటలు కూడా రాశారని, భువకవిత్వం వైపు నుంచి అభ్యుదయ కవిత్వం దిశగా అడుగులు వేసిన వ్యక్తి శ్రీశ్రీఅని అన్నారు. శ్రీశ్రీ సాగించిన అక్షరప్రయాణం అనితరసాధ్యంగా నిలిచిందని, ఇందులో 'పాడవోయి భారతీయుడా, 'తెలుగు వీర లేవరా' పాట ఒక్కటి చాలు అని ఆయన భావావేశం, ఆయన ప్రయోగించే పదాల పదును ఏ స్థాయిలో ఉంటుందనేది అర్థమవుతుందన్నారు. 'మహాకవి' అనే బిరుదును ఆయనకు అప్పగించిందన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమారన జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శనివారం డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.పావనీ వినయకుమార్, జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గీతా, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్షించారు. కార్పొరేటర్ పావనీ వినయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసిన కారణంగా డివిజన్‌లో తిరిగి అభివృద్ధి కార్యక్రమాలు గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను నిలిచిపోయిన, పెండింగ్‌లో ఉన్న పనులను సైతం వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసే విషయంలో కాంట్రాక్టర్లకు అధికారులు సహకరించడంతో పాటు వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. జిహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి కలిగే ఆటంకాలపై, సమస్యలపై ప్రస్తావిస్తానన్నారు.

### కెజిబివి నాన్‌టీచింగ్ సిబ్బంది జీతాలను వెంటనే పెంచాలి

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** ప్రొగ్రెసివ్ కేజీబీవీ నాన్‌టీచింగ్ సిబ్బంది జీతాలను వెంటనే పెంచాలని ప్రగతిశీల కసూర్బాగాంధీ బాలికా విద్యాలయాల నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎస్ఎల్.పద్మ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 465 కేజీబీవీ పాఠశాలలో, 300 కళాశాలల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్స్ తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతమున్న ధరలకు వచ్చే జీతాలు సరిపోవడం లేదని, తక్షణమే బేసిక్ పే ను నిర్ణయించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలని, కళాశాలలుగా అప్డైడ్ అయిన చోట కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కేజీబీవీ సర్వీస్ వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, ఏఎన్ఎంలకు నైట్‌డ్యూటీలను తగ్గించడంతో పాటు మెడికల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్ అయిన నాన్‌టీచింగ్ సిబ్బందికి రూ.5లక్షల నుంచి రూ.10లక్షల హానరోరియంను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళా విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలు మరింత మంచి ఫలితాలు సాధించాలంటే అందులో పనిచేస్తున్న సిబ్బందికి మంచి వేతనాలు ఉండాలని, గౌరవప్రదమైన జీవితం ఉండాలని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కేజీబీవీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణ, ఏ.అశోక్, సహాయ కార్యదర్శులు షాహిదా, సైదమ్మ, లక్ష్మీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాధా, నాగమ్మ, కోశాధికారి లక్ష్మీనరసమ్మతో పాటు వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి, నరసమ్మ, హసీనా, వీరమణజి, మౌనిక, బాలమణి, పార్వతమ్మ, శాంతి, యాదమ్మ, సాంబశివుడు, అంజనమ్మ, జంగమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

### హెబ్రోన్‌చర్చ్ వద్ద ఉద్రిక్తత-పోలీసుల రంగప్రవేశం

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు ఎంతో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న గోల్కొండక్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్ చర్చ్ వద్ద కొంత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. చర్చ్‌లోనికి ట్రస్ట్ సభ్యులు రావడానికి ప్రయత్నిస్తే సొసైటీ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులు చర్చ్‌ప్రాంగణానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ విషయంలో శుక్రవారం సాయంత్రం చర్చ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో హెబ్రోన్ చర్చ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాగి పీటరాచారి మాట్లాడుతూ చర్చ్‌లోకి రావడానికి ట్రస్ట్‌కు సంబంధించిన వ్యక్తులు దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ముఖ్యంగా రాయలసీమకు చెందిన 200మందిది గుండాలను చర్చ్‌కు తీసుకువచ్చి దాడులు చేయించి లోనికి రావడానికి ప్రయత్నించడంతో సొసైటీ సభ్యులు అడ్డుకున్నారన్నారు. ఇదే విషయంపై స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడకి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారన్నారు. 1971లో భక్తసింగ్ సొసైటీని ఏర్పాటు చేశారని, ఆయన మరణించిన తర్వాత రాయలసీమకు చెందిన ఎస్ఎస్.పీటర్ మరికొంత మంది 2004 సంవత్సరంలో ట్రస్ట్ ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి దాడులు చేస్తూనే ఉన్నారని అన్నారు. ఈ దాడుల విషయంలో పూర్తిగా న్యాయ విచారణ జరగాల్సిందేనని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

**సిటీసివిల్ కోర్టు ఆర్డర్ ఇచ్చింది**

కాగా సిటీసివిల్ కోర్టులో తమకు అనుకూలంగా ట్రస్ట్‌కు అనుగుణంగా ఆర్డర్ ఇచ్చిందని ట్రస్ట్ సభ్యులు పాల్ డేవిడ్, అద్దంకి ఇమాన్యుయేల్, సామ్యుల్ తెలిపారు. రాగి పీటరాచారి అక్రమంగా చర్చ్‌లో కొనసాగుతున్నారని ఆరోపించారు. తమకు న్యాయంచేయాలని వారు డిమాండ్ చేశారు.

## నేటికి కొనసాగుతున్న శ్రీశ్రీ స్ఫూర్తి

### -తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** శ్రీశ్రీ అందించిన స్ఫూర్తి నేటికీ కొనసాగుతోందని తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. శనివారం మహాకవి శ్రీశ్రీ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో కవులు, రచయితలు ట్యాంక్‌బండ్‌పై ఉన్న శ్రీశ్రీ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్ పూర్వ ప్రధానాచార్యులు మోతుకూరి నరహరి తొలుత శ్రీశ్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్మిక,కర్షక పక్షం వహించిన తొలి కవి శ్రీశ్రీ అని అన్నారు. పిల్లల కోసం శైశవగీతిని రాశారని అన్నారు. కె.ఆనందాచారి మాట్లాడుతూ శ్రీశ్రీ మరణించి నలబై ఏండ్లు గడుస్తున్నా ఆయన చూపిన కవితామార్గం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఆ దిశగా సాహిత్యకారులు అడుగులు వేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహనకృష్ణ, సహాయ కార్యదర్శి సలీమ, నాయకులు మహేష్‌దుర్గే, ముజాహిద్, రాజయ్యగౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి



**అత్తాపూర్ జూన్15,ప్రభాతవార్త :**
బక్రీద్ పండగను ప్రశాంతవాతవరణంలో జరుపుకోవాలని జిహెచ్‌ఎంసి డిప్యూటి కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.శనివారం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తొకల శ్రీనివాస్ రెడ్డి,ఎంఐఎం కార్పొరేటర్లు,వివిధ పార్టీల నాయకులతో రాజేంద్రనగర్‌లోని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో డిప్యూటి కమిషనర్,రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్‌లు ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....బక్రీద్ పండుగను మతలకతీతంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.బక్రీద్ సందర్భంగా కళేబరాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.అదేవిధంగా బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు నమోజ్ చేసుకొని స్థలాన్ని సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని విద్యుత్ అధికారులు కూడా పండగ రోజు కరెంట్ పోకుండా చూడాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఒక్కరికి ఒకరు సహకరించుకోని బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.బక్రీద్‌కి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు,పాల్గొన్నారు.

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని సీనియర్ బిజెపి నాయకులు డి.ఆనంద్ గుప్త కలిసినప్పటి

**చార్మినార్,జూన్ 15 ప్రభాతవార్త :** కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని పాతబస్తీకి చెందిన సీనియర్ బిజెపి నాయకులు డి.ఆనంద్ గుప్తతో పాటు పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువ కప్పి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులే

### -సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**చిక్కడపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:** నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులేనని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కేంద్ర సమాచార పూర్వ కమిషనర్, నల్సార్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ రచించిన 'భారత రాజ్యాంగ పీఠిక' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభలో ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితిఅధినేత ప్రొఫెసర్ కోదండరామ్, సీనియర్ సంపాదకులుఉ కె.రామచంద్రమూర్తి, ఎంఎస్‌కో పబ్లికేషన్స్ విజయకుమార్, శ్రీశ్రీ ప్రింటర్స్ ప్రతినిధి విశ్వేశ్వరరావు, దాని తదితరులు పాల్గొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సహజ వనరులు, సంపదను ఎవరిచేతుల్లోకి వెళ్లకుండా ఉండే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని, రాజ్యాంగంలో పొందుపరిచి ఉందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్‌యే రచించారని, ఆయన రాజ్యాంగ నిర్మాతలో ముందు వరుసలో ఉంటారన్నాఉ. భారత సమాజం ఊపిరిఆగిపోయే స్థితిలో ఉందని, ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నామన్నామనిపిస్తుందన్నారు. నేటికి సమాజం ఏమి మారలేదని, భయంవేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు.

## వేదమంత్రోచ్ఛారణలతో శ్రీవేంకటేశ్వరస్వామి పరమపదోత్సవం

**నాంపల్లి, జూన్ 15 ప్రభాతవార్త :** శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామివారి పంచదశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాల్లో భాగం శనివారం రాత్రి వేదపండితులు, అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ వేంకటేశ్వరస్వామి పరమ పదోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఉదయం 7గంటల నుండి సేవాకాల పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో ఎస్‌బిహెచ్ కాలనీ వద్ద గాంధీనగర్‌లో ఉన్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో జూన్ 14 నుండి 6రోజులపాటు జరుగుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి విశేష కైంకర్యములలో రేపు 16 ఆదివారం ఉదయం 8గంటల నుండి ఉత్సవారంభ స్నపనం, నూత్తందాది, చాత్మర, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురారోపణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, చతుస్థావర్చన, ద్వజాదిహోమం, ధ్వజారోహణం; రాత్రి 7గంటల నుండి నిత్యహోమము, బేరీపూజ, దేవతాహ్వానము, నిత్యపారాయణాదుల ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ కమిటీ వివరించింది.

## రేషన్ బియ్యం పట్టివేత

### 22 క్వింటాళ్ళు స్వాధీనం, ఇద్దరు అరెస్టు ఒకరు పరారీ

**అల్వాల్, జూన్ 15 ప్రభాతవార్త:**
పేద ప్రజలు కడుపులు నింపాల్సిన బియ్యం పక్కదారి పడుతున్న వైనం మరోసారి వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ పని తీరు ఏ విధంగా ఉందో మరోసారి బహిర్గతమైంది. అల్వాల్‌లో ఏకంగా 28 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం జరిగింది. రెండు వాహనాలులో రేషన్ బియ్యం తరులుతోందనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మాటు వేశారు. మచ్చబొల్లారం వద్దకు వాహనాలు వచ్చిన వెంటనే వాటిని పోలీసులు ఆపారు. రెండు వాహనాలులోని ముగ్గురు వ్యక్తులులో ఒకరు ఘటనా స్థలం నుంచి పరారు కాగా ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బిక్షపతి అనే వ్యక్తి తప్పించుకోగా ఇస్లావత్ పాండు, కెతావద్ బద్య పోలీసులు అదుపులో ఉన్నాడు. ముగ్గురు వ్యక్తులు బొమ్మల రామారం గ్రామం, జీవురాల తండాకు చెందిన వారు. రేషన్ బియ్యం ఎక్కడ సేకరించారు ఎక్కడికి తీసుకుని వెళుతున్నారు అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ముషీరాబాద్‌లోని ఆలియ ప్రభుత్వ స్కూల్‌లో భారతసేవా ఆశ్రమ సంఘ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఐఎస్ అధికారి దేవసేనా,స్వామి మునీశ్వరానందా,స్వామి వెంకటేశ్వర నందా



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏపీజీవిబి బ్యాంకు అధికారులు

## డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, జూన్15, ప్రభాతవార్త:** బ్యాకింగ్ రంగంలో ప్రవేశపెట్టిన డిజిటల్ సేవలను ఖాతాదారులు అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. డిజిటల్ టెక్నాలజీతో ఖాతాదారులు సత్వరమే బ్యాంకింగ్ రంగాల సేవలను వేగవంతంగా పొందగలరని వివరించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు బ్యాకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. ఫీల్డ్‌ఆఫీసర్లు జగన్‌మోహన్,పండరినాథ్‌లు హాజరై సైబర్ నేరాలు, ఖాతాల వినియోగం, రుణాలు, చెల్లింపులు వంటి వాటి సేవలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల కేసులు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి బారినపడకుండా ఎలా మసులుకోవాలనో ఉదహరించి వివరించారు. అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా పిన్, ఓటీపీ నెంబర్ల వంటి వాటిని ఇతరులకు చెప్పకూడదన్నారు. సమస్య ఉత్పన్నమైనప్పుడు వెంటనే బ్యాంకులో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ఈసేవా కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమీషనర్ వసంత

**ఆమనగల్లు, జూన్15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను పొందేందుకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కమీషనర్ వసంత తెలిపారు. పథకాలకు దరఖాస్తులను మున్సిపాలిటీ కార్యాలయంలో నూతనంగా ప్రజాపాలన ఈసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. శనివారం మధ్యాహ్నం కమీషనర్ వసంత ఈసేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసంధర్భంగా ఆమె ఈసేవా కేంద్రంలో వినియోగంపై వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకా లను కోరుకునే వారు ఈసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచిం చారు. ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్ కనెక్షన్ సంఖ్య, సిలిండర్ సంఖ్య, ఎల్‌పీజీ కస్టమర్ గుర్తింపు సంఖ్య, మొబైల్ నెంబర్‌తో జీరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించని టీచర్‌కు నోటీసు జారీ

### ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంఈఓ



నియామకపు పత్రం అందజేస్తున్న ఎంఈఓ సర్దార్‌నాయక్

**ఆమనగల్లు, జూన్15, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలో పలు గ్రామాల్లో శనివారం మండల ఇంచార్జీ విద్యాధికారి సర్దార్‌నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల పనితీరును పరిశీలించారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, రాంనుంతల, పెద్దతండా, గేట్‌తండాలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల హాజరు శాతంతోపాటు, యూనిఫారాలు, పాఠ్య పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాంనుంతల పాఠశాలకు ఉదయం 9.40 ని.లకు వెళ్ళగా అప్పటికీ ఉపాధ్యాయురాలు బి.స్వాతి రాకపోవడంతో ఆమెకు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. సమయ పాలన పాటించని వారి పట్ల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీకాంత్ సమక్షంలో జిహెచ్ఎంగా పదోన్నతి పొందిన పాండుకు నియామకపు పత్రం అందజేశారు.

## పాఠ్యపుస్తకాలు..ఏకరూప దుస్తుల అందజేత

### బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి



పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్, జూన్15, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ద్వార విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయబడిన పాఠ్యపుస్త కాలు, ఏకరూప దుస్తులు, నోట్‌బుక్స్‌ను ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ళలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలకంఠం,మాజీ ఏఎంసీ ఛైర్మన్ వెంకట్ రాములుగౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఇస్తున్న సదుపాయాలు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళికసదుపాలు ఏర్పాటుతోపాటు సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్,మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రాథమికో న్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్,నాణ్యమైన విద్యాబోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా బోధన ఉంటుందన్నారు.ప్రతి బడిఈడు పిల్లలను తమ తల్లిదండ్రులు పనికి పంపించకుండా బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిందేందుకు కృషిచేయాలని వారు కోరారు.విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచిపేరు తీసుకురావాల న్నారు.

### నాటు సారా తయారు చేసిన, విక్రయించిన చర్యలు : తహసిల్దార్

**పెద్దేముల్, జూన్ 15, ప్రభాతవార్త:** నాటు సారా తయారు చేసిన, విక్రయించిన చర్యలు తప్పవని తహసిల్దార్ కిషన్ హెచ్చరించారు. పెద్దేముల్‌మండలం కందనెల్లితాండాకు చెందిన రాథోడ్ కాంతిబాయి గుట్టుచప్పుడు కాకుండా సారా తయారు చేస్తుందన్న సమాచారం తెలుసుకున్న తాండూరుఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. విచారణలో సారా తయారు చేస్తుందని నిజం తేలడంతో శనివారం మండల తహసిల్దార్ ముందు కాంతిబాయినిఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ మరోసారి సారా తయారుచేసిన, విక్రయించిన రూ. 2 లక్షల జరిమానతో పాటు రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు.

## కళ్యాణ మహోత్సంలో పాల్గొన్న కార్పొరేటర్

**యూసుఫ్‌గూడ, జూన్ 15, ప్రభాతవార్త**
వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో శ్రీ వెంక టేశ్వర స్వామి వారి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో ఘనం గా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.ఈ పూజా కార్యక్రమాలలో డివిజన్ కార్పోరేటర్ దేదిప్యవిజయ్ కుమార్, పాల్గొని స్వామి వారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈకార్య క్రమంలో ఆలయ కమిటి సభ్యులు శ్రీనువాస్, దామోదర్, పూజారి బాలు, కట్టా లక్ష్మీ, వాణి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవలను అందించడమే లక్ష్యం

శామిర్‌పేట జూన్15,ప్రభాతవార్త : అమేజాన్ గత 15 నెలలుగా వివిధ ప్రైమ్ సభ్యత్వం ధరల ప్రణాళికలను పరీక్షిస్తోంది.అందువలన కస్టమ్స్ ఇబ్బందులు లేని కస్టమర్స్ యొక్క షాపింగ్ ప్రాధాన్యాతలకు అనుగుణమైన విజయవంతమైన షాపింగ్ అనుభవాన్ని పొందగలరు.వివిధ కస్టమర్ అవసరాలకు సేవలు అందించే వివిధ సభ్యత్వ టీయర్స్ ఆదాయం విభాగాలు ఉన్నాయని వెల్లడించింది.

# కోటి ఆశల "చేయూత"

-ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపు
-రూ.4వేల పెన్షన్ ఎప్పుడిస్తారోనన్న చర్చ
-గ్రేటర్‌లో 6.33లక్షల మంది లబ్దిదారులు
-పెండింగ్, కొత్త దరఖాస్తుదారులకు ఆశలు



**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** ఆరునెలల క్రితం కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై దృష్టిసారించి ఇప్పటికే కొన్నింటికి చుట్టింది. రేషన్ కార్డులుసైతం ఇస్తామని ప్రకటించింది. అయితే గత మూడు నెలలపాటు ఎన్నికల హడావిడీ ఉండటం,కోడ్ వంటివి అడ్డంకిగా మారడటంతో వాటి అమలుకు సాధ్య పడలేదు. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ముగియడం, ప్రభుత్వం సైతం ఆరుగ్యారంటీలలో మిగతావాటిపై దృష్టి సారించడంతో మరోగ్యారెంటీ "చేయూత"పై ఆశలు చిగురిస్తున్నాయి. గ్యారంటీ అమలైతే ..పేద కుటుంబాల బృద్దులు, వితంతులు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత ,ఒంటరి మహిళల తదితర సామాజిక పెన్షనర్ల 4వేలకు పెరగనుంది. ఈనేపథ్యంలో ఆయా వర్గాలవారు ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం నెలవారీగా రూ.2016 పెన్షన్ అందుతుండటంగా..ఈమొత్తం రూ.4వేలకు చేరనుంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం మీద 6,33,209 మంది పెన్షన్ దారులు ఉన్నారు. వీరిలో దివ్యాంగులు 81,114 మంది ఉండగా..మిగిలిన వృద్దాప్య ,వితంతు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత ,బిడి వర్కర్స్,హెచ్ఐవీ ఫైలేరియా తదితర పెన్షన్‌దారులు 5,52,095 మందికి పైగా ఉన్నారు. మరో వైపు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మరో రెండులక్షల మంది వరకు ఉండవచ్చని అంచనా. దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ జరిగి సెర్ఫ్‌నకు ప్రతిపాదనలు వెళ్ళినా మంజూరు మాత్రం పెండింగ్ లోనే ఉండిపోయింది. దరఖాస్తు చేసుకోని వారు మరోలక్ష మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది.

**నాలుగేళ్లుగా ఎదురుచూపులు..**

గత ప్రభత్వంలో నాలుగేళ్లుగా కొత్త పెన్షన్ల మంజూరు ఊసే లేకుండా పోయింది. రెండేళ్ల క్రితం వయస్సు సడలింపు 57 ఏళ్లకు పైబడి వారి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ..అందులో 40శాతం మాత్రమే మంజూరు లభించగా మిగతా తిరస్కరణకు గురయ్యారు. 65ఏళ్లు దాటిన వృద్దాప్య, వివంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, బీడీ తదితర ఫించన్ల కోసం ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్పటికీ ఆమోద ముద్ర పడకపోవడం గమనార్హం. అలాగే వృద్ధాప్య పింఛన్‌దారు మృతి చెందితే అతని భార్య ఫించన్ మంజూరు ప్రక్రియ కూడా పెండింగ్‌లోనే మగ్గుతోంది. మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని దరఖాస్తుదారులు కలెక్టరేట్, తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోతుంది.

అధికారులు సైతం ఫించన్లు ఎప్పుడు మంజూరవుతాయో స్పష్టత ఇవ్వకపోవడంతో పేద కుటుంబాలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. కొత్త ప్రభుత్వంలో అయినా తమ సమస్య పరిష్కరామవుతుందని కోటి ఆశలతో వారు ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి అరికట్టాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే టీచింగ్ నాన్‌టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రతలకై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ కమిటీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, ప్రైవేట్ లెక్చరర్స్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగుల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల కబంధ హస్తాల్లో విలవిలలాడుతున్న ప్రభుత్వాలు వాటిని అడ్డుకట్ట వేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రైవేట్ పరమైన అంగడి సరకుగా మారిం దన్నారు. ప్రజాపాలన అని చెప్పుకునే ప్రభుత్వాలు పేదలను నెత్తురితో లక్షలకోట్ల వ్యాపారం చేస్తున్న క్యాపిటలిస్ట్‌లపై ఈడి, ఐటీ దాడులు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ప్రభు త్వం వెంటనే స్పందించి విద్యావ్యవస్థపై దృష్టి సారించి ప్రక్షాళనకు పూనుకోవాలన్నారు ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వినోద్ కుమార్, యోగేష్ యాదవ్, వేల్పూరి కామేశ్వర్‌రావు, నీరు డు కృష్ణ, రామకృష్ణ, మహేందర్‌రావు, గోపిచంద్ర, ఎన్ఎంబిఐ రాష్ట్ర నాయకులు కృష్ణనాయక్, పోలే విష్ణు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలి

**సైఫాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** ప్రైవేటు రంగంలో రిజర్వే షన్‌లు కల్పించాలని సోషలిస్ట్ జనతా కాంగ్రెస్ కూటమి జాతీయ అధ్యక్షుడు లామ్ జైబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పీపుల్స్ ఎడ్యుకే షన్ ట్రస్ కార్యాలయంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌ల చట్టంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోదీ గెలుపుకు స్నేహపూర్వకంగా దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని, ఇప్పటికైనా సామాజిక న్యాయం కోసం డా.బి.ఆర్. అంబేద్కర్ పార్లమెం ట్‌లో ఏ సమస్యలపై రాజీనామా చేశారో ఆ సమస్యలన్నింటిని పరి ష్కారించాలని డిమాండ్ చేశారు. ఓబిసి జనాభా లెక్కలు చేపట్టాలని, రిజర్వే షన్‌లు, హిందూ కోడ్ బిల్లు, ఎస్సీ, ఎస్టీ చట్టం కఠినతరం చేయాలని, మహిళా రిజర్వేషన్‌లలో ఓబిసి మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిధుల కోత..మందుల కొరత

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త**



ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాల కొరత వేధిస్తుంది. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పంపిణీదారుల మందుల సరఫరాను నిలిపివేస్తున్నట్టు చెప్తున్నారు. దీంతో మందులు సరైన మోతాదులో దొరకని పరిస్థితి నెలకొన్నదని వైద్యులు వాపోతున్నారు. ఇందులో సాధారణ ఔషధాల నుంచి విలువైన, ప్రాణాధార ఔషధాలు కూడా ఉన్నట్టు చెప్తున్నారు.సాధారణంగా వైద్యారోగ్య శాఖ టీఎస్ ఎంఎస్ఐడీసీ ద్వారా డిస్ట్రిబ్యూటర్లు, సప్లయర్ల నుంచి ఔషధాలను కొనుగోలు చేస్తుంది.ఎస్ఐ దవాఖానలు, డిస్పెన్సరీలకు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి సరఫరా చేస్తుంది. గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ వంటి ప్రధాన ఆస్పత్రులు కొన్ని మందులను నేరుగా కొనుగోలు చేస్తుంటాయి. నిర్ణీత గడువుతో చెల్లింపులు చేస్తుంటాయి.టీఎస్ఎంఎస్ఐడీసీ, ఈఎస్ఐ, హైదరాబాద్‌లోని ప్రధాన ఆస్పత్రుల నుంచి తమకు సుమారు రూ.400 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నదని 'ట్వీన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్' సభ్యులే స్వయంగా తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మందుల సరఫరా నిలిపివేసినట్టు చెప్పారు. ఈఎస్ఐ నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.280 కోట్ల నిధులు వచ్చాయని, వాటిని కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు బ్యాంకుల నుంచి ఓవర్ డ్రాఫ్ట్ కూడా ఇవ్వడం లేదని, దీంతో కంపెనీలకు నగదు చెల్లించలేక చేతులెత్తేసినట్టు చెప్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రికి, వైద్యారోగ్యశాఖ మంత్రికి, ఇతర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా చెల్లింపులు జరగడం లేదని వాపోయారు.

**అడుగంటుతున్న నిల్వలు..**

సాధారణంగా ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా మందులను నిల్వ ఉంచుతుంది. డిస్ట్రిబ్యూటర్లు సరఫరా నిలిపివేసినా.. గతంలో నిల్వ ఉంచిన ఔషధాలతో ఇప్పటివరకు నెట్టుకొస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ నిల్వలు కూడా అడుగంటిపోతుండటంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టాక్ కావాలని అడిగితే వెంటనే మందులు రావడంలేదని వైద్యులు చెప్తున్నారు. నాలుగైదు రోజుల తర్వాత కొంత మేరే స్టాక్ వస్తున్నదని వాపోతున్నారు. జ్వరం, జలుబు వంటి చిననన వ్యాధులు, బీపీ, మధుమేహ రోగులకు ఇచ్చే నిరంతర ఔషధాలకు పెద్దగా ఇబ్బంది లేదని, దవాఖాన చికిత్సల్లో వాడే ప్రాణాధార మందులకు మాత్రం కొరత ఏర్పడిందని తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఒకటి రెండు వారాల్లో అన్ని రకాల మందులకు కొరత ఏర్పడటం ఖాయమని చెప్తున్నారు. మందుల కొరత విషయంపై టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులను వివరణ కోరగా.. నిల్వలకు ఇబ్బంది లేదని చెప్తున్నారు. ఎన్నికల ప్రచారం, పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఇప్పటికైనా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఇప్పటికైనా చొరవ తీసుకొని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.







## ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఆకట్టుకున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

**హైదరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త :** భారత వైమానిక దళంలోని ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ శాఖలకు చెందిన 235 ఫ్లైట్ క్యాడెట్‌ల శిక్షణ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది. అనంతరం నిర్వహించిన మార్చ్‌పాస్ట్, విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఊరేగింపు



పుర వీధుల్లో గజ వాహనంపై శ్రీవారిని ఊరేగిస్తున్న దృశ్యం



శాంతి కళ్యాణంలో మంగళధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

**సైఫాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు తిరునిలయంలో శాంతి కళ్యాణం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో వందలాది మంది పాల్గొని తిలకించారు. అంతకు ముందు ఉదయం 8 గంటలకు శ్రీవారిని గజ వాహనంపై పురవీధుల్లో ఘనంగా ఊరేగించడం జరిగింది. ఈ ఊరేగింపులో పాల్గొన్న వందలాది మంది భక్తుల గోవింద నామస్మరణలతో పురవీధులు మారు మ్రోగాయి. భక్తులు శ్రీవారికి బ్రహ్మరథం పట్టారు. రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో జరిగింది. ఈ కార్యక్రమాల్లో టిటిడి డిప్యూటి ఈవో రమేష్ బాబు, దేవాలయం లోకల్ అడ్వయిజరీ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు త్రినాథ్ బాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు దేవాలయంలో శ్రీదేవి భూదేవి శ్రీవేంకటేశ్వరస్వామని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణతోపాటు ఉదయం అల్పహారం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ కొనసాగింది. తిరుపతి నుంచి వచ్చిన శ్రీవారి లడ్డు ప్రసాదం విక్రయం కూడా జరిగింది.

**నేడే శ్రీవారికి రథోత్సవం**

శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహోత్సవాల్లో భాగం ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీవారికి రథోత్సవం కార్యక్రమం పురవీధుల్లో కొనసాగనున్నది. రాత్రి8 గంటలకు అశ్వవాహనంపై శ్రీవారి ఊరేగింపు జరు గుతుంది.

**రేపు బ్రహోత్సవాలు ముగింపు**

శ్రీవేంకటేశ్వరస్వామి 19వ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల 17వ తేదీ సోమవారంతో ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, 10.30 గంటలకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి పెద్ద ఎత్తున పుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజవరోహణం జరగనున్నాయి. ఈ నెల 12వ తేదీన ఈ బ్రహోత్సవాలు ప్రారంభమైన సంగతి పాఠకులకు విధితమే.

## ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం మసాబ్‌ట్యాంక్ మురదాబాద్ ,చాచానెహ్రూనగర్ , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శపాఠశాలల్లో చేపట్టిన హౌలిక వసతులు, రిపేర్‌పనులను పరిశీలించి ,విద్యార్థులకు నోట్‌బుక్కులు అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలకు కావాల్సిన బెంచీలని అందించాలని, ఒకటీచర్‌ను డిప్యూటీషన్ పై వేయాలని డిఈవోను, అంగన్వాడీ కేంద్రం డిడబ్ల్యూవోను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఉపసంచాలకులు ,యాదయ్య, డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్లు, హెచ్ఎం అబ్దుల్ సాజిద్, వసుధ పాల్గొన్నారు.

## భగవంతాపూర్ రోడ్డు ఆక్రమణలు తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

(వార్త ప్రభావం)

**బేగంపేట జూన్ 15,ప్రభాతవార్త**

బేగంపేట విమానాశ్రయం ఆనుకుని ఉండే భగవంతాపూర్ బస్తీ లోపలికి వెళ్లాలన్నా,బయటకు రావాలన్నా ఒకే దారి ఆ దారిని ఫుట్‌ఫాత్ ను ఆక్రమించి చిరు వ్యాపారాలు చేస్తున్న వారి వద్దకు వచ్చే వాహనదారులు తమ వాహనాలను నిర్లక్ష్యంగా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండటంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు,బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇదే విషయంపై ప్రభాతవార్త హైదరాబాద్ మినీలో శనివారం ,,భగవంతాపూర్ బస్తీకి వెళ్లాలన్నా, రావాలన్నా ఒకే రోడ్డు.ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించకుంటే రాకపోకలు కష్టం, అనే కథనం ప్రచురితమైంది.ఈ కథనం పై స్పందించిన బేగంపేట ట్రాఫిక్ అడిషనల్ డీ సీ పీ సాలె రంగారావు వెంటనే సిబ్బందికి ఆదేశాలిచ్చి భగవంతాపూర్ రోడ్డు ఆక్రమించి ఉన్న వాహనాలను అక్కడి నుంచి తరలించారు.అలాగే ఫుట్ ఫాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తూ వారి వద్దకు వచ్చే కస్టమర్ల వల్ల ప్రజలకు ఇబ్బంది కల్గిస్తున్న టిఫిన్ సెంటర్లు,ఛాయ్,పాన్ డబ్బాల వారిని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.రోడ్లపైన వాహనాలు పార్కింగ్ చేస్తే వెంటనే వాటిని పోలీస్‌స్టేషన్ కు తరలిస్తామని వాహనదారులను హెచ్చరించారు.ఈ మార్గంలో ప్రతి రోజు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తెరగాలని,రోడ్లపై పార్కింగ్ చేయవద్దని, నిర్లక్ష్యంగా వాహనాలు పార్కింగ్ చేస్తే వారికి ఛలాన్లు విధిస్తామని,అలాగే టిఫిన్ సెంటర్లు,ఛాయ్ దుకాణ దారులు కూడా బస్తీకి వెళ్లే రోడ్డు పైన ఎలాంటి వస్తువులు,బోర్డులు కూడా పెట్టవద్దని అలా చేసినట్లైతే వారిపై కేసులు నమోదు చేస్తామని,ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు తెలియజేసారు.

## విద్యార్థి ఆత్మహత్యాయత్నం



తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి రవి

**తార్నాక, జూన్ 15 ప్రభాతవార్త:** అనుమానాస్పంద స్థితిలో నిజాం కాలేజ్ విద్యార్థి హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలకు గురైన రవిని తోటి విద్యార్థులు అంబులెన్స్ సహాయంతో వెంటనే ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్నాకలోగల ఇంటర్నేషనల్ హాస్టల్లో ఉండే ముల్కగల్ల రవి నిజాం కాలేజ్‌లో ఎంఎ తెలుగు మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం కుదుర్మల్ల గ్రామానికి చెందిన ముల్కగల్ల రవి డిఎస్సీ ప్రిపేర్ అవుతున్నాడు. అతని ఆత్మహత్యాయత్నానికి ప్రేమ వ్యవహారమే కారణమని అతని జేబులో సూసైడ్ నోటు కూడ దొరికిందని విద్యార్థులు తెలిపారు. కాగా ఈ విషయాన్ని పోలీసులు చెప్పడంలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

**సరూర్‌నగర్, మే 14 ప్రభాతవార్త:** పాత కక్షలతో ఒక యువకుడిని కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసిన ముగ్గురు నిందితులతో పాటు ఒక మైనర్ బాలుడిని బాలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పోలీసుల కథనం ప్రకారం కారు డెకార్ పని చేసే హాఫీజ్ బాబానగర్‌కు చెందిన సయ్యద్ సమీర్ (19)తో రెండు నెలల క్రితం స్థానికంగా ఉండే సేల్స్‌మన్ పని చేసే మహ్మద్ సోహెల్ (20)తో ఘర్షణ జరిగింది. దీనిని మనస్సులో పెట్టుకొని కక్షతో ఉన్న సోహెల్ సమీర్‌ను అంతం చేయాలని పన్నాగం పన్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 13న రాత్రి సమీర్‌ను కిడ్నాప్ చేసి బాలాపూర్ రాయల్ కాలనీ సమీపంలోని గుర్రం చెరువు వద్ద కత్తులతో పొడిచి హత్య చేశాడు. అయితే ఈ హత్యతో సంబంధం ఉన్న సోహెల్‌తో పాటు మహ్మద్ అబ్దుల్ గౌస్ (20), మహ్మద్ అర్బాజ్ (20), ఒక మైనర్ బాలుడిని పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు పంపారు.

## ఆగివున్న డిసిఎం ఢీకొని ఇద్దరు యువకులు మృతి

-తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న మరో యువకుడు..

**మూసాపేట, జూన్ 15, ప్రభాతవార్త**

అతివేగంతో.. అజాగ్రత్తతో ద్విచక్ర వాహనం నడుపుతూ ఆగివున్న డీసీఎం వెనుక భాగంలో ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సూరారం, గాజులరామారంకు చెందిన మైనర్లు సంధ్య ఉదయ్ కుమార్ (18), సోను (20), షఫీలు డియో ద్విచక్ర వాహనం టీఎస్ 07 5377 నంబర్ గల వాహనంపై శుక్రవారం రాత్రి వై జంక్షన్ నుంచి కెపిహెచ్‌బికి వెళ్తుండగా వారు నడుపుతున్న ద్విచక్ర వాహనం అతివేగంగా, అజాగ్రత్తతో హెచ్ఆర్ 38 ఏఎఫ్ 6203 నంబర్ గల ఆగివునన డీసీఎం వెనుక భాగంలో ఢీకొట్టారు. ఈ ఘటనలో సంధ్య ఉదయ్ కుమార్, సోనులు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. షఫీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు సేకరించి మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖండాంతరాలు దాటిన తెలుగుజాతి కూడిపూడి నృత్యం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు




కళాకారిణిని సత్కరిస్తున్న మంత్రి కృష్ణారావు, మామిడిహరికృష్ణ, సుధీర్‌రావు, అలేఖ్యపుంజాల

**రవీంద్రభారతి, జూన్ 15 ప్రభాతవార్త :** తెలుగు నేలపై పుటిన తెలుగుజాతి శాస్త్రీయ నృత్యం కూచిపూడి ఖండాంతరాలు దాటి మన కళావైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, యువజనశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూచిపూడి నృత్యంను అభ్యసించిన ప్రముఖ నాట్యగురువు బొంపల్లి సుధీర్‌రావు గత 38 సంవత్సరాలుగా నిస్వార్థంతో ఎంతోమంది చిన్నారులకు నేర్పించి గొప్పకళాకారులుగా తీర్చిదిద్దడం హర్షదాయకమని ఆయన్ను ఎంతగానో అభినందించారు. తెలంగాణలో కళల అభ్యున్నతి పాటుపడుతున్న ఇలాంటి వారికి తగిన సహాయసహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శ్రీ సద్గురు శివానంద నృత్యమాల డ్యాన్స్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నృత్యమాల 2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత అలేఖ్య పుంజాల, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితర అతిథులతో కలిసి గురువు సుధీర్‌రావు, నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను సత్కరించి అభినందించారు.

## రెవెన్యూ ట్రిబ్యునల్స్‌లో సీనియర్ న్యాయవాదులను సభ్యులుగా నియమించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయబోయే రెవెన్యూ ట్రిబ్యునల్స్‌లో సీనియర్ న్యాయవాదులను సభ్యులుగా నియమించాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం కవాడిగూడలోని కార్యాలయంలో ఆయ న విలేఖరులతో మాట్లాడుతూ రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటం అభినందనీయమని, దీని ద్వారా సత్వర భూవివాద తీర్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రెవెన్యూ ట్రిబ్యునల్స్ ఏర్పాటుచేస్తామని చెప్లి చేయలేకపోయిందని, అదే విధంగా స్థానిక సంస్థలు, మున్సి పల్ చట్టాల ప్రకారం మున్సిపల్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేస్తామని చెప్పికూడా చేయలేకపోయిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయితీ ట్రిబ్యునల్‌ను 2019లో ఏర్పాటుచేసింది కానీ అది 2021లో ముగిసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటుచేయటం వల్ల భూవివాదాలలో జాప్యం జరగకుండా, త్వరగా పరిష్కారమవుతాయని, దీనివల్ల భూవివాదగ్రస్తులకే కాకుండా పౌర సమాజానికి కూడా ప్రభుత్వంపై గౌరవభావం, నమ్మకం ఏర్పడతాయని పేర్కొన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

### -ఎసిపి కాపుగంటి శ్రీనివాసరావు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 15, ప్రభాతవార్త**

పండుగలను మతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ కాపుగంటి శ్రీనివాసరావు సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని కూకట్‌పల్లిలోని ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్స్‌లో బాచుపల్లి, అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని మత పెద్దల సమక్షంలో శనివారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్‌పల్లి ఏసీపీ కాపుగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరూ పండుగలను మతాలకతీతంగా ప్రోత్సహించాలని చెప్పారు. బక్రీద్ పండుగలో ఇచేనచ కురుబానిలో రక్తం రోడ్డుపై వేయ కుండా చుట్టు ప్రక్కల వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాంతి యుతంగా పండుగను జరుపుకునేలా మత పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు కృష్ణమో హన్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగుతుంది

**ముషీరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** శ్రీశ్రీ స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగుతుందని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందాచారి అన్నారు. శనివారం మహాకవి శ్రీశ్రీ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాహితి ఆధ్వ ర్యంలో కవులు, రచయితలు ట్యాంక్ బండ్‌పై గల శ్రీశ్రీ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు పూర్వ ప్రధానాచార్యులు మోతుకూరు నరహరి మాట్లాడుతూ కార్మిక, కర్షక పక్షం వహించిన తొలి కవి శ్రీశ్రీ అన్నారు.

## సాధాసీదాగా సాధారణ సర్వసభ్య సమావేశం



**నాల్‌కల్, జూన్ 15. ప్రభాతవార్త** నాల్‌కల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి అంజయ్య అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం సాధాసీదాగా జరిగింది. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రశ్నో త్తరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి గౌసోద్దీన్ ఎంపిడివో సురేష్ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ఎంఈవో మారుతి రాథోడ్ ఏఓ లావణ్య వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకువచ్చేలా చర్యలు

### యూబిఐ రీజినల్ మేనేజర్ వికాస్



వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి మహిళలతో మాట్లాడుతున్న యూబిఐ రీజినల్ మేనేజర్ వికాస్

**సిద్దిపేట రూరల్, జూన్ 15, ప్రభాతవార్త :** మహిళలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకవచ్చే విధంగా నైపుణ్యాలను, అర్థికంగా ఎదగడానికి పలు కార ్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వికాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశాల మేరకు శనివారం మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల ద్వారా మహిళ సాధికారత సాధించడానికి ప్రణాళిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలతో ట్రాన్స్ పర్సన్స్‌లకు వ్యక్తిగత, గ్రూప్‌ల వారీగా అందుబాటులో ఉన్న పథకాలను వివరించారు. ప్రధాన మంత్రి జాన్ ధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, యూనియన్ ముస్టాన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్, వ్యాపార రంగంలో ముందుకు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి



ఏఓకు పిర్యాదు చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

**సంగారెడ్డి జూన్ 15,ప్రభాతవార్త:** సంగారెడ్డి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. జిల్లా కార్యాదర్శి అనిల్ ఆద్వర్యంలో జిల్లా కమీటి సభ్యులు శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఏఓకు వినతి పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా రెస్టారెంట్లు, బార్, హోటల్‌లలో కల్తీజరిగి, ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నా, వీటిని అరికట్టాల్సిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అయా యాజామాన్యలకు తోత్తుగా మారి పట్టించుకోవడంలేదని పిర్యాదులో పెర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న, ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు హోటళ్ళు, రెస్టారెంట్లు, బార్లు విచ్చలవిడిగా కల్తీలకు పాల్పడుతున్నారని, కుళ్ళిపోయిన అహారపదార్థలు వినియోగదారులకు ఇస్తున్నారని, గతంలో ఝుమ్, ఝుమ్ దాభాలో తిన్నవారు కొందరు అస్వస్థకు గురయ్యారని, నేషనల్ మార్ట్‌లో గడువుదాటిన సరుకులు అమ్మడం జరిగిందని, సదాసివపేటలోని ఒక హోటల్ అహారంతిని కొంతమంది అస్వస్థకు గురయ్యారని పిర్యాదులో పెర్కొన్నారు. కల్తీని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ఫుడ్ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ తరపున అందోళన చేపడతామని వారు పెర్కొన్నారు. పిర్యాదు చేసిన వారిలో సాయి, శ్రీశైలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్ల పోచమ్మ అమ్మవారికి బండ్ల ఊరేగింపు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్15 ప్రభాతవార్త:** మృగశిర కార్తె పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌లో వెలసిన మాతా నల్ల పోచమ్మకు ఈ నెల 16న ఆదివారం సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఎల్. లింగారెడ్డి, ఎల్. మల్లారెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలు, వివిధ పుష్పాలతో విశేషాలంకరణలో ప్రత్యేక పూజలు జరుగుతాయని వారు తెలిపారు. అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పణ ఉంటుందని, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి

**హుస్నాబాద్, జూన్15, ప్రభాతవార్త** లంబాడి బాలికపై అత్యాచారం చేసిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజునాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీసుల నిర్లక్ష్యం తోనే హైదరాబాద్ నడివొడ్డున మైనర్ బాలిక అత్యాచారం, హత్య జరిగిందని ఆరోపించారు. వారం రోజుల క్రితమే మైనర్ బాలిక వసంత తప్పిపోయిందని ఫిర్యాదు అందగానే పోలీసులు స్పందించకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందన్నారు. పోలీసుల నిర్లక్ష్యపు దర్యాప్తుకు ఇది నిదర్శనమన్నారు. కేసు విషయం అడిగేందుకు వెళ్లే వారిపై అక్కడి పోలీసులు సిసి కెమోరాలు లేవనే నిర్లక్ష్య సమాధానం చెప్పడం సిగ్గుచేటన్నారు. బాలిక అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరి తీయడంతో పాటు పోలీసులపై సైతం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని హుస్నాబాద్‌లోని బంజారా భవన్‌లో శనివారం గిరిజన నాయకులు వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం బంజారా భవన్ వెళ్లేందుకు వెంటనే రోడ్డు వేయడంతో పాటు రోడ్డు కు అడ్డంగా ఉన్న ఇండ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. వెంటనే బం జారా భవన్‌కు రోడ్డు వేయని పక్షంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు సత్యం నాయక్, వీరన్న నాయక్, చంద్రు. శ్రీనివాస్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**పటాన్‌చెరు, జూన్ 15, ప్రభాతవార్త:** పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల రుపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 168 దుకాణాల సముదాయం పనులను వేగవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మార్కెటింగ్ శాఖ అధికారులతో కలిసి మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరగిందని తెలిపారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతులు, వ్యాపారులు మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. అందుకు అనుగుణంగా 20 కోట్ల రుపాయలతో 168 దుకాణాల సముదాయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ మూలంగా నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడిదని, త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూరగాయలు, ఉల్లితో పాటు మేకలు, గొర్రెల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్‌పంపిణీ

**టేక్మాల్, జూన్ 15 ప్రభాతవార్త:** సమాజ సేవలో మేము సైతం అంటు టేక్మాల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుకు కదిలారు. అనుకున్నదే తడువుగా శనివారం టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలోని 47 మంది విద్యార్థులందరికి నోట్ బుక్స్, పెన్నులు పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సొంత లాభం మాని.. పరుల కొసం పాటు పడుదాం అనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు వారు చెప్పారు. మారు మూల ప్రాంతాల్లోని పేద కుటుంబాలు అర్థికంగా లేక పోవడంతో చాల ఇబ్బందులకు గురైతారన్నారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను అందజేస్తుంది. తమ వంతుగా విద్యార్థులకు నోట్స్ బుక్స్‌ను అందజేయాలన్న ఆలోచనతో ముందుకు సాగినట్లువారు చెప్పారు. కుసంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అనేది గొప్ప నిర్ణయమన్నారు. పిఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షులు అమీరోద్దిన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కరానికి ఎప్పుడు కలం పట్టుకొని పాత్రికేయులు వారి వంతుగా విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు దుర్గయ్య మాట్లాడుతూ గత 35 ఏళ్ల ఉపాధ్యా వృత్తిలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చూడలేదని టేక్మాల్ ప్రెస్‌క్లబ్ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదన్నారు. ఇందులో టీయుడబ్ల్యుజె టేక్మాల్ మండల అధ్యక్షులు యాదయ్య, నాయకులు ఆనంద్, రమేష్, బాగయ్య, మహేందర్, క్రిష్ణ, శ్రీనివాస్, నవీన్, యాదగౌడ్, అశోక్, సుధాకర్, వెంకట్, పవన్, రాజు, పాఠశాల ప్రధనోపాద్యాయులు సహదేవ్, ఉపాధ్యాయులు నరేష్, మల్కాపూర్ పంచాయితీ కార్యదర్శి అనితన, విద్యాకమిటీ సభ్యులు తదితరులున్నారు.

## మూడు నెలల నుండి మూలుగుతున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, జూన్15 ప్రభాతవార్త:** దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించడం లేదన్న చందంగా ఉంది అధికారుల తీరు.. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన చెక్కులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఎన్నికల కోడ్ అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో పుర్ర ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెక్కులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఎన్నికల కోడ్ అంటూ పంపిణీ చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని ప్రభాకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలని అన్నారు. ఎన్నో అప్పులు చేసి తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తే అధికారులు కాలయాపన చేయడం ఏంటని ప్రభాకర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంసానిపల్లిలో పాఠ్యపుస్తకాల పంపిణీ

**కొల్చారం, జూన్15 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని అంసాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులతో కలిసి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు సత్యనారాయణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు, మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ను సన్మానించిన బీజేపీ నేతలు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్15 ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎంపీగా భారీ మోజారిటీతో గెలిచిన ఈటెల రాజేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మెదక్ బీజేపీ నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్‌ను మెదక్ బీజేపీ నేతలు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఈటెల రాజేందర్ సూచించినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి బీజేపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరినట్లు ఆయన వివరించారు. ఈటెల రాజేందర్ సూచనలు, సలహాలతో మెదక్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా నరేందర్, మల్కా సత్యనారాయణ, ముక్క సుధాకర్, కల్కి నాగరాజు, వడ్ల జనార్ధన్, లోకమయిన లోకేస్, సుంకోజు రాజు, అంకం శ్రీనివాస్, అల్లం మధు, జక్కుల శేఖర్, నాగరాజు, బుద్ధి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## గోవులను హింసించి చంపే వారిపై చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి, జూన్15 ప్రభాతవార్త:** గోవులను హింసించి చంపే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక తహాశీల్దార్ తులసీరామ్, ఎస్ఐ నవతాగౌడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ, భజరంగదళ్ నాయకులు మాట్లాడుతూ సకల దేవాతా స్వరూపం గోమాత అని, వేద కాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావించి హిందువులు పూజిస్తున్నారని అన్నారు. దేశ ఆర్థికానికి, పర్యవరణ పరిరక్షణకు, వ్యవసాయానికి, మానవళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారమని అన్నారు. అలాంటి గోమాతను, గో సంతతిని విచ్చలవిడిగా వధిస్తున్నారని, గోవులను కాపాడాలనే ఉద్దేశంతో దేశీ గోవంశ రక్షణ సంవర్ధన కమిటీ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దార్ తులసీరామ్, ఎస్ఐ నవతాగౌడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు చందు, నవీన్ పటేల్, విక్రమ్, యాదగిరి, మల్లేష్, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**పెద్దశంకరంపేట, జూన్15 ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు దానంపల్లి నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, సుభాష్‌గౌడ్, గంగారెడ్డి, భానుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి

### సంగయ్య, వెంకట్రామిరెడ్డి

**కొల్చారం, జూన్15 ప్రభాతవార్త:** టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సంక్షేమంలో సామాజిక విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, విద్యారంగ సంక్షోభం కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి, ఆట, పాట, మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్కలు వక్తలుగా ప్రసంగిస్తారని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు, విద్యాభిమానులు హాజరై విద్యా సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు రామచంద్రం, ఫెడరేషన్ సీనియర్ నాయకులు రాములు, తిరుపతిరెడ్డిలు హాజరవుతున్నారని వివరించారు.

## టిపిటిఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి

**గజ్వేల్, జూన్ 15 (ప్రభాతవార్త):** టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు పిలుపునిచ్చారు. శనివారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో టిపిటిఎఫ్ విద్యా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సంక్షోభంలో సామాజిక విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, విద్యారంగ సంక్షోభం-కార్తవ్యాలు అనే అంశంపై ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.నర్సింహారెడ్డి, ఆట-పాట-మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్కలు వక్తలుగా ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవెల్లి మల్లికార్జున్, జోన్ కన్వీనర్ గోక విద్యాసాగర్, గజ్వేల్ అధ్యక్షుడు పాపగారి పాపిరెడ్డి, తాళ్ల నాగరాజు, సీనియర్ కార్యకర్తలు ఎల్లయ్య, కరుణాకర్, సురేష్, హఫీజ్, రమేష్, హరిబాబు, మోహన్‌రావు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కెసిఆర్ మార్క్ డెవలప్మెంట్ కనబడటంలేదా?

### -మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 15 (ప్రభాతవార్త): కేంద్రంలోని నరేంద్రమోడి మార్క్ డెవలప్మెంట్ ఏమిటని బిజెపి నాయకులను మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుల మతాల పేరుతో ఓట్లను బిచ్చగాళ్ళ మాదిరిగా అడుగుతూ రాజకీయ లబ్ధి పొందుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్‌కు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నరేంద్రమోడి సర్కార్ అబద్దపు హామీలతో గద్దెనెక్కిందని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలు నమ్మే విధంగా ప్రచారం చేశారన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఏ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించలేదన్నారు. కొందరు స్థానికంగా ఉండే బిజెపి వెదవలు కెసిఆర్‌పై చేస్తున్న విమర్శలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మార్క్ డెవలప్మెంట్ ఉందని, బిజెపి వెదవలకు అది అర్థం కావడంలేదన్నారు. గత పది సంవత్సరాల హయాంలో కెసిఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను, కెసిఆర్ అభివృద్ధి చేసిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలుచేసే దమ్ము ధైర్యం బిజెపి నాయకులకు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అన్ని హంగులతో అభివృద్ధి చేశారని, రైతులకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం, కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టులు నిర్మాణం చేయడం జరిగిందని, ఎండల్లో సైతం రైతులకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ప్రతి ఇంటికి నల్లాల ద్వారా సురక్షితమైన గోదావరి జలాలను అందించడం, గజ్వేల్‌లో కెజి టు పిజి వరకు ఎడ్యుకేషన్‌హబ్, ఐఒసి బిల్డింగ్, మహతి ఆడిటోరియం, అగ్రికల్చర్, ఫారెస్ట్ కళాశాలలు, హార్టికల్చర్ యూనివర్సిటీ, రింగ్‌రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, కుల సంఘాల భవనాలు ఎన్నో సకల అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయినా ఇంత వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## గోవధను ఆపండి

**చిన్నశంకరంపేట, జూన్ 15, ప్రభాతవార్త:** గోవధను ఆపాలని బిజెవైఎం జిల్లా కోశాధికారి మధు పోలిసులను కోరారు. శనివారం నాడు గోవధను ఆపాలని కోరుతూ చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్‌కు వారు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువులు దైవంగా భావించే గోమాతను చంపి తింటున్నారని ఆవేదన వ్యక్త చేశారు. రవాణా చేసే వారిపైన చట్టరీత్యా శిక్షించాలని కొరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షులు బాబు, ప్రసాద్, రాంప్రసాద్, బానోత్ సర్దార్, సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## రశీదు తప్పని సరిగా ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, జూన్ 15, ప్రభాతవార్త:** విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్ తెలిపారు. శనివారం మండలంలో విత్తన దుకాణాలను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులో సంతకం తిసుకొని రశీదు ఇవ్వాలని, అలాగే రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లలో నమోదు చేయాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా ఇచ్చిన రశీదులను భద్రపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించే ధరలకే ఎరువులను విక్రయించాలని, లేకపోతే కఠిన చర్యలను తిసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎండు గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**పటాన్‌చెరు, జూన్ 15, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ తేజ కాలనీలో ఎండు గంజాయిని అమ్ముతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సాజిద్ ఇక్బ్ అనే వ్యక్తిని మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆ వ్యక్తి నుండి 620 గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అత్యాచారాలు అరికట్టలేని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

**హుస్నాబాద్, జూన్15, ప్రభాతవార్త** గిరిజనులపై అత్యాచారాలు అరికట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని బిజెపి గిరిజన మోర్చ జిల్లా మాజీ అధ్యక్షులు సునావత్ మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నడిగడ్డ మియాపూర్‌లో గల తండాలో మైనర్ బాలిక వసంతపై అత్యాచారం జరగడం సిగ్గుచేటన్నారు. వారం రోజుల క్రితం మిస్సయిన గిరిజన బాలిక శవాన్ని పోలీసులు చెత్తకుండీలో గుర్తించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పోలీసులు మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.



గవర్నర్ బండారు దత్తాత్రేయకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవీందర్

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన రవీందర్

**అమీన్‌పూర్, జూన్15 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెల్లి రవీందర్, రవన్న యువసేన సభ్యులు శనివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను చండీగఢ్ రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అద్దెల్లి రవీందర్ 25 సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి అలుపెరుగకుండా సేవలు చేస్తున్నందుకు రవీందర్‌ను గవర్నర్ బండారు దాత్తాత్రేయ అభినందించి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. రవన్న యువసేన సభ్యులు సాయిరెడ్డి, అద్దెల్లి శంకర్ ప్రసాద్, పవన్, రాంరెడ్డి, అద్దెల్లి మహేష్ కుమార్ తదితరులు గవర్నర్ దత్తాత్రేయను కలిసిన వారిలో ఉన్నారు.

## కాశీక్షేత్రం కోసం.. ఒకకోటి పార్థివ శివలింగాలు

### ఘనంగా ముగింపు కార్యక్రమం



శివలింగాల తయారు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

**రామాయంపేట, జూన్ 15, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో పవిత్ర కాశీక్షేత్రము కొరకు కోటి పార్థివ శివలింగాలు తయారు చేయడం జరిగింది. గత నెల పదవ తేది నుంచి ఈనెల 11 వరకు సాయూహికంగా అందరూ కలిసి 75144 పార్థివ శివలింగాలను తయారు చేయడం జరిగింది. కాశీ పుణ్యక్షేత్రం వాస్తవ్యులు గోలి అశోక్‌గుప్తా సంకల్పం మేరకు రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో శుక్రవారం నాడు శివలింగాలు తయారు చేసే ముగాంపు కార్యక్రమం జరిగింది. శివలింగాలను తయారు చేయడానికి రామాయంపేట పట్టణ, చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు చాలా ఉత్సాహంగా వచ్చి శివలింగాల తయారు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ముగాంపు సందర్భంగా శివచాలిసా, హనుమాన్ చాలీసా, లలిత సహస్రనామ స్తోత్రం, పారాయణం, శివ భజనలు, కీర్తనలు పాడడం జరిగింది. కార్యక్రమములో ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి అశోక్, కమిటీ సభ్యులకు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, మహాసభ నాయకులు సూదం మల్లేశం, పల్లెర్ల రమేష్, గుండు సత్యనారాయణ, కాసం రాజు, ఎనిశెట్టి అశోక్, ఎర్రం శ్రీనివాస్, గౌరిశెట్టి చంద్రశేఖర్, చొల్లేటి సంతోష్, తోట కిరణ్, బొందుగుల రాజు, బొమ్మెర్ల శేఖర్, మహిళా అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి, బొమ్మెర్ల లావణ్య, గుండు శ్యామలతోపాటు ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ లోన్ చెక్కును అందజేసిన పిఎసిఎస్ చైర్మెన్



లబ్దిదారునికి చెక్కు అందజేస్తున్న పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, జూన్ 15, ప్రభాతవార్త :** రామాయంపేట మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం, సీఈవో పుట్టి నర్సింలు ఆధ్వర్యంలో శనివారం రోజు మండలంలోని దంతేపల్లి గ్రామానికి చెందిన మెగావత్ చందర్‌కు పౌల్ట్రీ లోన్ నిమిత్తం రూ.7,12,500/- రూపాయల చెక్కును వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాదె చంద్రం మాట్లాడుతూ సహకార సంఘం క్రాప్‌లోన్ మరియు దీర్ఘకాలిక లోన్స్, ట్రాక్టర్లు, పౌల్ట్రీ, డైరీ లోన్స్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధి కోసమే ఈ లోన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చంద్రం కోరారు.

## చేబర్తి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**మర్కుక్, జూన్ 15 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం చేబర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నర్సింలు ఆధ్వర్యంలో శనివారం చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్‌గుప్త విద్యార్థులకు పలకలు, బలపాలు, బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గుడాల శేఖర్‌గుప్త మాట్లాడుతూ నేటి బాల బాలికలే రేపటి భావిభారత పౌరులు అని, చిన్ననాటి నుంచే విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్దేశ్వర్, జర్నలిస్ట్ జాలని యాదగిరి, చిన్ని కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అఖిల, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, సుదీష్ణ, స్వాతి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు రాణి, స్వప్న, విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పీసీసీ పదవి సురేష్‌శెట్కార్‌కు ఇవ్వాలి

**కంగ్టి, జూన్ 15ప్రభాతవార్త:** పీసీసీ పదవి సురేష్‌శెట్కార్‌కు ఇవ్వాలని కంగ్టి మండల పీఎసీఎస్ అధ్యక్షులు మారుతిరెడ్డి కోరుతన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన అభిమానులు మండల ప్రజలు తమ అభిమాన నాయకుడు శెట్కార్ కాంగ్రెస్ పార్టీకి ఏనలేని కృషి చేసిందని, తమ పదవి త్యాగానికి సిద్ధమైన నాయకుడని వారన్నారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా పేరు పొందిన వ్యక్తి కాబట్టి హైకమండ్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జన కార్గే, ఎపీఎ అధ్యక్షులు సోనియాగాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు విన్నపం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ మారుతిరెడ్డి, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు జీవన్, ఉప సర్పంచ్ గోపాల్, మెంబర్ పాండు తదితరులు తెలిపారు.

## బక్రీద్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**జహీరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** ఈనెల 17వ తేదిన బక్రీద్ పండుగ ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు రెవిన్యూ అధికారులకు మాజీ మంత్రి చంద్రశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈద్గాల వద్ద మంచినీటి వసతి తదితర వసతులు ముస్లీం సోదరులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మైనార్టీ నాయకులు ఖాజామియా, మహ్మద్ గౌస్, ఇనాయత్ అలీ, అబ్దుల్ సమద్, జమీల్ ఖురేషి, హాజీ ఖురేషీ, నస్రుల్లాఖాన్, సోహోల్ తదితరులు పాల్గొన్నారు.